విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు

మామిళ్లగూడెం, మే 6 : ఖమ్మంలో ఆదివారం కురిసిన భారీ వర్షం, ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయని ఖమ్మం విద్యుత్ ఎస్ఈ సురేందర్ తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు తక్షణ చర్యలను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నట్లు తెలిపారు. ఖమ్మం టౌన్, రూరల్ ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు ముగిశాయన్నారు. మిగిలిన చోట్ల త్వరితగతిన పూర్తి చేసి సరఫరాను పునరుద్ధరిస్తామన్నారు. ఈదురుగాలుల కారణంగా విద్యుత్‌శాఖకు భారీ నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. సుమారు 50 స్తంభాలు, 9 నియంత్రికలు నేలకొరిగినట్లు తెలిపారు. పందిళ్లపల్లిలో టవర్ పడిపోయినట్లు పేర్కొన్నారు. చింతకాని, నాగులవంచ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు పనులు జరుగుతున్నాయన్నారు.

దరిపల్లి మనోజ్‌కు సన్మానం

వైరాటౌన్, మే 6: ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించిన దరిపల్లి మనోజ్‌ను మొల్లమాంబ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన దరిపల్లి సాయిబాబు, నాగమణి దంపతుల కుమారుడు మనోజ్ 467/470 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా మొల్లమాంబ కుమ్మర సంఘం నాయకులు మనోజ్‌ను శాలువాతో సత్కరించారు. గుమ్మడదల వెంకటనారాయణ, సంగెపు వెంకటేశ్వర్లు, ఇనగంటి ప్రసాద్, ఇలాసాగరం వెంకటేశ్వర్లు, ఇలాసాగరం నరేష్, దరిపల్లి మధు, దరిపల్లి నిఖిల్ పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) सिंडिकेट Syndicate
కెనరా బ్యాంక్ ఖమ్మం

స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)]

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇక మీదట ''చట్టం''గా రిఫర్ చేయబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 10,82,704.43 (పది లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల నాలుగు రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా **రుణ గ్రహీత: శ్రీ మనోజ్ కుమార్ నున్న తండ్రి సత్యనారాయణ,** ఇ.నం. 1-122, చైతన్య నగర్, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం-507004 వారిని కోరుతూ **04-03-2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **06 మే, 2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **రూ. 10,82,704.43** మరియు దానిపై వడ్డీతోసహా సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ
ఖమ్మం, ఖమ్మం రూరల్ మండలం, పెద్దతండా గ్రామ పంచాయతీ పరిధులు, ఏదులాపురం రెవెన్యూ గ్రామంలోని సర్వే నం. 221/A1, 221/E1 & 222/A1లో ప్లాట్ నం. 2 గల 204-00 చ.గజాల విస్తీర్ణపు నివాసిత ఖాళీ స్థలం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 30 అ.రోడ్డు, **పశ్చిమం:** ఇతరులు ఖాళీ స్థలం, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నం.3.
తేది: 06-05-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఖమ్మం కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) सिंडिकेट Syndicate
కెనరా బ్యాంక్ ఖమ్మం-507003

స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)]

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇక మీదట ''చట్టం''గా రిఫర్ చేయబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 48,02,698.45 (నలభై ఎనిమిది లక్షల రెండు వేల ఆరు వందల తొంభై ఎనిమిది రూపాయల నలభై ఐదు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా **రుణ గ్రహీత: M/s. సామినేని హరీష్ కుమార్ కమీషన్ మర్చంట్, ప్రొప్రయిటర్ సామినేని బాబురావు** తండ్రి పుల్లయ్య, ఇ.నం. 1-7-73, జూబ్లీపుర, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం-507003 వారిని కోరుతూ **15-02-2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **06 మే, 2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **రూ. 48,02,698.45** మరియు దానిపై వడ్డీతోసహా సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ
ఖమ్మం అర్బన్, ఖమ్మం జిల్లా, జూబ్లీపుర వద్ద గల, ఎస్ఆర్ఓ ఖమ్మంతో అమలు చేయబడిన డాక్యుమెంటు డీడ్ నం. 10462/2016 తేది: 10-10-2016 ప్రకారం 191.00 చ. గజాల విస్తీర్ణపు శిథిలమైన మంగళూరు టైల్డ్ ఇల్లు నం. 1-7-73 పై నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్ యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** పుసులూరి వీరయ్య ఇల్లు, **పశ్చిమం:** మున్సిపల్ లైన్, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** మున్సిపల్ లేన్.
తేది: 06-05-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఖమ్మం కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) सिंडिकेट Syndicate
కెనరా బ్యాంక్ ఖమ్మం

స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)]

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇక మీదట ''చట్టం''గా రిఫర్ చేయబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 13,81,392.19 (పదమూడు లక్షల ఎనభై ఒక్క వేల మూడు వందల తొంభై రెండు రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా **రుణ గ్రహీత: శ్రీమతి సుధారాణి బోయపాటి భర్త శ్రీనివాసరావు,** ఇ.నం. 8 3 1, పెద్ద తండా, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం-507003 వారిని కోరుతూ **04-03-2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **06 మే, 2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **రూ. 13,81,392.19** మరియు దానిపై వడ్డీతోసహా సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధులు, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మంలోని, వెలుగుమట్ల రెవెన్యూ గ్రామంలోని సర్వే నం. 156/Aలో 39.00 చదరపు గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటా భూమితో కలిపి **GRR-శ్రీనివాసం**లోని **గోదావరి** బ్లాక్‌లో కామన్ ఏరియాతోపాటు 798 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 4వ అంతస్తు, **ఫ్లాట్ నం. 510** గల ఆర్‌సిసి రూఫ్ ఫ్రేమ్డ్ స్ట్రక్చర్ యావత్తు.
సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** ఖాళీ, **పశ్చిమం:** ఖాళీ.
తేది: 06-05-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఖమ్మం కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) सिंडिकेट Syndicate
ఖమ్మం శాఖ (775) 1-7-70, మధు కాంప్లెక్స్ ఖమ్మం, తెలంగాణ-507003

స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)]

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇక మీదట ''చట్టం''గా రిఫర్ చేయబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 47,76,926.06 (నలభై ఏడు లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల ఇరవై ఆరు రూపాయల ఆరు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా **రుణ గ్రహీత: M/s. సాయిరాం పౌల్ట్రీ ఫార్మ్,** ప్రాతినిధ్యం వహిస్తున్న దాని అధీకృత సంతకందారు శ్రీ పోరిక ఇందిర, ఇ.నం. 432/A/1, రఘునాథపాలెం, ఖమ్మం, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం-507002 వారిని కోరుతూ **21-12-2023** తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **06 మే, 2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **రూ. 47,76,926.06** మరియు దానిపై వడ్డీతోసహా సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ
ఖమ్మం టౌన్‌లోని శుక్రవారపు పేట వీధి నందు గల పై సదరు ఇంటి నంబరు (పాత నం.2-16/30)లో గల శిథిలమైన ఇంటిపై ఇ.నం. 8-6-113 గల ఇంటి ప్రకారం 200.00 చ.గజాల విస్తీర్ణంలో నిర్మించిన నివాసిత భవనం గ్రౌండ్ ఫ్లోర్ & 1వ అంతస్తు యావత్తు. **సరిహద్దులు:తూర్పు:** నం. 8-6-114 ప్రకారం రాజయ్య ఇల్లు, **పశ్చిమం:** గని ఇల్లు ఇ.నం. 8-6-112, **ఉత్తరం:** మోహన్‌లాల్ ఇల్లు, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు.
తేది: 06-05-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఖమ్మం కెనరా బ్యాంక్

కొణిజర్ల, ఎర్రుపాలెం మండలాల్లో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కాంగ్రెస్‌వి '420' అబద్ధాలు

- **బీఆర్‌ఎస్ గెలుపుతోనే సంక్షేమం సుసాధ్యం**
- **ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ నేతలు**

కాంగ్రెస్ 420 అబద్ధాలతో రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్నదని బీఆర్‌ఎస్ నేతలు పేర్కొన్నారు. ఖమ్మం లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కోరుతూ సోమవారం ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లోనూ విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ గెలుపుతోనే సంక్షేమం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. నామాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

'నామా' తనయుల ప్రచారం..

ఎప్పుడూ ప్రజల కోసం పరితపించే నాయకుడు నామా నాగేశ్వరరావు అని, ఆయన గెలిస్తేనే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్‌ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కుమారులు నామా పృథ్వితేజ, నామా భవ్య తేజ, నామా సాయిరాం పేర్కొన్నారు. తమ తండ్రి విజయాన్ని కాంక్షిస్తూ వారు సోమవారం ఖమ్మంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు.

నా తొలి ఓటు రైతుబిడ్డకు: లా విద్యార్థిని

రైతుబిడ్డ నామా నాగేశ్వరరావుకే తన తొలి ఓటు వేస్తానని లా విద్యార్థిని తోట కూరి సాయి నిఖిల అన్నారు. సోమవారం నామాను ఆయన స్వగృహంలో కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

'నామా'కు మద్దతు తెలుపుతున్న విద్యార్థిని

రఘునాథపాలెంలో మాట్లాడుతున్న అజయ్

ఖమ్మం 2వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న నేతలు

వేంసూరులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

ఖమ్మంలో ప్రచారం చేస్తున్న నాయకులు

రఘునాథపాలెంలో..

వైరా టౌన్‌లో..

ఖమ్మంలో ప్రచారం చేస్తున్న 'నామా' కుమారులు

పంటల నష్ట పరిహారం జీవో విడుదల

జిల్లా వ్యాప్తంగా పదిమంది రైతులకే పరిహారం

ఖమ్మం వ్యవసాయం, మే 6: రెండునెలల క్రితం జిల్లావ్యాప్తంగా కురిసిన వర్షానికి పంట నష్టపరిహారం నిధుల విడుదలకు సంబంధించి జీవో విడుదల అయినట్లు జిల్లా వ్యవసాయశాఖ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రి ల్ నెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో అకాల వర్షం, భారీ గాలిదుమారంతో సాగు రైతులు తీవ్ర ఇబ్బందులుపడిన సంగతి తెలిసిందే. అందు కు సంబంధించి పంట నష్టం వివరాలు సేకరించిన వ్యవసాయశాఖ అధికారు లు రాష్ట్ర ప్రభుత్వంకు నివేదిక అందజేశారు. సోమవారం ఎన్నికల కమిషన్ అ నుమతి తరువాత రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పంట నష్ట పరిహారానికి సంబంధించిన జీఓ విడుదల చేసింది. అందులో భాగంగానే జిల్లాలో కేవలం సింగరేణి మండలంకు సంబంధించి 10 మంది రైతులకు సంబంధించి 13.21 ఎకరాల మామిడితోటలకు మాత్ర మే 33శాతంకు పైగా నష్టం జరిగిందని వ్యవసాయశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది, 10 మంది మామిడి రై తులకు మాత్రమే నిధులు మంజూ రి కావడంతో వరి, ఇతర సాగు రైతులకు పరిహారం ప్రశ్నార్థకమయ్యింది.

కృషి విజ్ఞాన కేంద్రంలో స్వర్ణోత్సవాలు

వైరా టౌన్, మే 6: వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం స్వర్ణోత్సవాలు జరిగాయి. 1974 మార్చి 21న కేవీకేను స్థాపించారు. స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని కృషి విజ్ఞాన కేంద్రం వైరాలో సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా స్వర్ణలత, హేమంత్‌కుమార్, విజయనిర్మల మాట్లాడుతూ.. కేవీకేల సేవా కార్యక్రమాల గురించి వివరించారు. జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వేణుమనోహర్, ఆర్‌ఈఏసీ సభ్యుడు రాణాప్రతాప్ కేవీకేకి ధన్యవాదాలు తెలిపారు.

తెలుగు అధ్యాపకుడికి డాక్టరేట్

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 6: ఖమ్మం ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాల తెలుగు విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ కిరణ్‌కుమార్‌కు హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 'ఖమ్మం జిల్లా కోలాటం పాటలు-పరిశీలన' అనే అంశంపై ఓయూ తెలుగు విభాగం విశ్రాంత ఆచార్యులు పర్యవేక్షణలో పరిశోధనా సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. అధ్యాపకుడిని ప్రిన్సిపాల్ జాకీరుల్లా, వైస్ ప్రిన్సిపాల్ బీవీ రెడ్డి, జీవన్‌కుమార్ అభినందించారు.

కూసుమంచి శివాలయానికి

జాతీయ స్థాయి గుర్తింపునకు కృషి

ఛత్తీస్‌గఢ్ మాజీ మంత్రి, రుద్రమదేవి వారసుడు కమల్

కూసుమంచి, మే 6: కాకతీయుల కాలంలో నిర్మించిన కూసుమంచి శివాలయం నిర్మాణం చాలా అద్భుతంగా ఉన్నదని, జాతియ స్థాయిలో ఆలయ అభివృద్ధికి, గుర్తింపు కోసం కృషి చేస్తానని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మాజీ మంత్రి కమల్ చంద్ర భజ్ దేవ్ అన్నారు. రుద్రమదేవి 22వ తరానికి చెందిన వారసుడు కమల్ చంద్ర్ సోమవారం ఆలయాన్ని పరిశీలించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మేకల సంతోష్‌రెడ్డి, అనంతుల ఉపేందర్, మల్లారెడ్డి, ఉపేందర్‌రెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఛత్తీస్‌గఢ్ మాజీ మంత్రి

ధాన్యం కొనుగోలును వేగిరం చేయాలి

సమీక్ష సమావేశంలో ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం, మే 6 : జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు 236 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. 78 కేంద్రాల్లో కొనుగోళ్లు జరిపినట్లు, ఇప్పటికీ 11,317.720 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఓపీఎంఎస్ నమోదులు త్వరితగతిన పూర్తిచేసి, రైతులకు ధాన్యం డబ్బులు అందేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, డీఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా రవాణా అధికారి ఆఫ్రీన్, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఎ అలీమ్, అదనపు డీఆర్డీవో శిరీష, అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలి

ఖమ్మం, మే 6 : అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని, జాగ్రత్తలు తీసుకుంటే వీటిని నివారించవచ్చని తెలిపారు. పంట పొలాల్లో వ్యర్థాల కాల్చివేత, బీడీ, సిగరెట్ కాల్చడం, వంటలు చేయడం వల్ల అడవుల్లో మంటలు వ్యాపించి నష్టం వాటిల్లుతుందన్నారు. సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డీఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి రేమాండ్ బాబు, అధికారులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో జాగ్రత్తలు తీసుకోవాలి

వైరాటౌన్, మే 6: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో జాగ్రత్తలు తీసుకోవాలని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను సోమవారం ఆయన పరిశీలించారు. పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పోలింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్ తదితర నిఘా బృందాలు, మైక్రో పరిశీలకులు, పోలీస్, సెక్టార్ అధికారులు, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు శుక్రవారం నుంచి మే 8 వరకు నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ లక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సారా స్వాధీనం

కొణిజర్ల, మే 6: నిల్వ ఉంచిన 4 లీటర్ల నాటు సారాను వైరా అబ్కారీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం సాయంత్రం తీగలబంజరలోని మంగ్యాకి చెందిన బెల్ట్‌షాపును తనిఖీ చేసిన ఆబ్కారీ పోలీసులు అనంతరం ఇంట్లో సోదాలు నిర్వహించగా ఒక ప్లాస్టిక్ క్యాన్‌లో 4 లీటర్ల నాటుసారాను గుర్తించారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి

ఎర్రుపాలెం, మే 6: మండల పరిధిలోని పెద్దగోపవరం గ్రామానికి చెందిన రాసమంటి వెంకటకృష్ణ (45) ఆదివారం సాయంత్రం వడదెబ్బతో మృతిచెందారు. గ్రామానికి చెందిన వెంకటకృష్ణ ఆదివారం పశువులు మేపేందుకు వెళ్లి తిరిగి రాలేదు. సాయంత్రం నుంచి కనిపించకుండా పోవడంతో బంధువులు, కుటుంబసభ్యులు వెతికారు. సోమవారం ఎర్రుపాలెం రైల్వేస్టేషన్ సమీపంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో మృతి చెంది ఉన్నట్లు గుర్తించి బంధువులకు సమాచారం అందించారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

మధిర, మే 6: రైలు నుంచి జారి పడి గుర్తు తెలియని వ్యక్తి మృత్యువాత పడిన ఘటన సోమవారం చోటు చేసుకున్న. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తొండలగోపవ రం-మధిర రైల్వేస్టేషన్ల మధ్య కి.మీ. నెం బర్ 536/30-537/2 వద్ద దిగువన ఓ వ్యక్తి రైలు నుంచి జారిపడి మృతిచెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు సహకారంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. ఈ కేసును మధిర జీఆర్పీ అవుట్ పోస్ట్ ఇన్‌చార్జి ఎస్.వేణుగోపాల్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మేనాల కళమ్మ,** W/o : **బాలకృష్ణ, వయస్సు :** 46 సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** వెంకటగిరి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం రూరల్ మండలం, గుదిమళ్ళ రెవిన్యూ పరిధిలోని, చిన్న వెంకటగిరి గ్రామ పంచాయితీ ఇ.నెం. 2-48/1 (Assessment No.1914) గల A.C. Sheet Roof House సంబంధిత స్థలం మొత్తం విస్తీర్ణం : 61-00 చ||గ|| = 51-00 చ||మీ|| అందు నిర్మించిన A.C. Sheet Roof House నిర్మాణ వైశాల్యం : 216-75 చ||అ||, మరియు A.C. Sheet Roof Toilet నిర్మాణ వైశాల్యం : 24-00 చ||అ|| మరియు అందుగల విద్యుత్ తదితర సమస్త ఫిట్టింగ్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 10587/2021** గల స్థిరాస్తికు హద్దులు : **తూర్పు:** G.P. Road, **పడమర :** House of Menala Guravaiah, **ఉత్తరం :** 3-00 Feet Way, **దక్షిణం :** House of D.Ramaswamy.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బేతపూడి సుహాసినీ బ్యూలా,** W/o : **కప్పల రాజభూషణ్, వయస్సు :** 44 సం||లు, **వృత్తి :** ప్రైవేట్ టీచర్, **నివాసం :** ఇ.నెం. 5-1-235, చర్చి కాంపౌండ్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, రఘునాథపాలెం మండలం, యం.చింతగుర్తి గ్రామ పంచాయితీ పరిధిలోగల యం.చింతగుర్తి గ్రామ సర్వే నెం. 249 మరియు 250/ఈ మిం.లే., ప్లాటు నెం. 121, విస్తీర్ణము : 166-66 చ||గ|| లేక తత్సమానం 139-34 చ||మీ||, **డాక్యుమెంట్ నెం.5586/2013** గల స్థిరాస్తికు హద్దులు : **తూర్పు:** 30-0 అడుగుల వెడల్పు గల ప్రపోజుడు రోడ్డు, **పడమర :** ప్లాటు నెం. 133, **ఉత్తరం :** ప్లాటు నెం. 122, **దక్షిణం :** ప్లాటు నెం. 120.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

'13న ఓటర్లకు ర్యాపిడో ఉచిత రైడ్‌లు'

సిటీ బ్యూరో, మే 6 (నమస్తే తెలంగాణ): ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకునేందుకు వీలుగా ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఓటు వేసేందుకు వెళ్లే వారికి ఆ రోజు తాము ఉచిత రైడ్లు అందిస్తామని ఆన్‌లైన్ ట్యాక్సీ సేవల సంస్థ ర్యాపిడో ప్రతినిధి పవన్ గుంటుపల్లి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని పటిష్టం చేయాలనే దృఢ సంకల్పంతో హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ వంటి ప్రధాన నగరాల్లో ఆ రోజు ఈ ఉచిత రైడ్లను అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. పోలింగ్ రోజున 'ఓట్ నౌ' అనే కోడ్‌ను ఉపయోగించి ర్యాపిడో యాప్‌లో ఈ ఉచిత రైడ్‌లను పొందవచ్చని సూచించారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ ఓటర్లకు ఆటో, క్యాబ్‌లలో కూడా ఉచిత రైడ్‌లు అందుబాటులో ఉంటాయని వివరించారు.

'విజయ' లో ఫేర్‌వెల్ డే

కొణిజర్ల, మే 6: మండల పరిధిలోని తనికెళ్ల విజయ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఫేర్‌వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్, వైస్‌చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.చిన్నయ్య, హెచ్‌వోడీలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. కళాశాల జీవితం ఎంతో విలువైందని, విద్యార్థులు విద్యతోపాటు మంచి అనుభవాలు, జ్ఞాపకాలు, మధుర స్మృతులు ఎప్పుడూ గుర్తుండిపోతాయని అన్నారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, డైరెక్టర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డాక్టర్ ఆయేషాతరుణం, డైరెక్టర్ అడ్మిషన్స్ డాక్టర్ ఫరీద్‌బాబా, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

మామిళ్లగూడెం, మే 6: ఆన్‌లైన్ ట్రేడింగ్ ముసుగులో సైబర్ కేటుగాళ్లు వేసే వలలో పడి మోసపోవద్దని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జిల్లా ప్రజలకు సూచించారు. ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట మోసపోయామని అనేక మంది సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్లలో చేస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో సీపీ స్పందించారు. అపరిచిత లింకులు, వెబ్‌సైట్లు, అప్లికేషన్స్, మెసేజ్‌లను నమ్మవద్దన్నారు. ఈ తరహా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు.

ఓటర్ స్లిప్పుల కోసం పరుగులు

రఘునాథపాలెం, మే 6 : లోక్‌సభ ఎన్నికల సందర్భంగా అందించే ఓటరు స్లిప్పుల కోసం ఓటర్లు ఉరుకులు పరుగులు తీస్తున్నారు. ఇంటింటికీ తిరిగి అందించాల్సిన బీఎల్‌వో ఆ దిశగా విధులు నిర్వహించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఖమ్మం నగరం పాండురంగాపురానికి చెందిన పలువురు బీఎల్‌వోలు ఇంటికి వచ్చిన వాళ్లకే స్లిప్పులను అందిస్తున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. కొంతమంది బీఎల్‌వోలు స్లిప్పులను తమ వద్దనే ఉంచుకొని ఓటర్లకు చేరవేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

బాధిత కుటుంబానికి సండ్ర పరామర్శ

సత్తుపల్లి టౌన్, మే 6: మండలంలోని రామానగరం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మోటపోతుల నాగేశ్వరరావు తండ్రి మోటబోతుల భిక్షం ఇటీవల మృతిచెందాడు. సోమవారం భిక్షం సంస్మరణ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616